# వెసెక్టమీ శస్త్రచికిత్సపై అవగాహన



జైనథ్‌లో ర్యాలీ తీస్తున్న వైద్య సిబ్బంది

జైనథ్, డిసెంబర్ 14 : పురుషులకు కోత, కుట్టులేని వెసెక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సులువైనదని మండల వైద్యురాలు నయనత, సుచల సూచించారు. గురువారం జైనథ్, గిమ్మ పీహెచ్‌సీలో వెసెక్టమీ అవగాహన శస్త్ర చికిత్సల పక్షోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కల్పించారు. ఈనెల 18 నుంచి 25 వరకు జిల్లాకేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జైనథ్, గిమ్మలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంజయ్య, సూపర్‌వైజర్లు వేణుగోపాల్, అనిత, అక్తర్ హు స్సేన్, విజయలక్ష్మి, ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**• ఇచ్చోడలో**

ఇచ్చోడ, డిసెంబర్ 14 : పురుషులకు కోత, కుట్టులేని వెసెక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌పై గురువారం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ సాగర్ అవగాహన కల్పించారు. వెసెక్టమీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాగర్ మాట్లాడుతూ ఈనెల 11నుంచి 28వ తేదీ వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాకేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చిక్సితలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ రాజుబాయి, ఏఎన్, ఆశ, సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.



బోథ్‌లో దుకాణాదారునికి లైసెన్సు అందజేస్తున్న ఎంపీవో, ఈవో

## వ్యాపారులు లైసెన్సులు తీసుకోవాలి

బోథ్, డిసెంబర్ 14 : వ్యాపారులంతా లైసెన్సులు తీసుకోవాలని బోథ్ మండల పంచాయతీ అధికారి జీవన్‌రెడ్డి సూచించారు. గురువారం బోథ్ లో దుకాణ సముదాయాలు తిరిగి వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ, వృత్తి వ్యాపారం చేసుకునే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్సులు పొంది ఉండాలన్నారు. ఇది వరకు లైసెన్సులు తీసుకున్న వారు రెన్యువల్ చేయించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించకుంటే చర్యలు

తాంసి, డిసెంబర్ 14 : వాహనదారులు హెల్మెట్ ధరించకుంటే చర్యలు తప్పవని ఎస్సై శివరాం హెచ్చరించారు. మండలకేంద్రంలో శుక్రవారం పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు సరిగా లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ధ్రువీకరణ పత్రాలను వాహనాల వెంబడి ఉంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వాహనదారుల చలానాలను చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 14 : అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతామని బీజేపీ నాయకులు ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేరలేదని టీఎంఆర్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ కుమార్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

## కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 14 : మండలంలోని లాండసాంగ్వి గ్రామంలో గురువారం అయ్యప్ప స్వామి మహా పడిపూజను కన్నుల పండువగా నిర్వహించారు. హరి హరుల తనయుడు మణికుంఠుడి పంచామృతాలతో అభిషేకించారు. గణపతి, అయ్యప్ప స్వామి చిత్రపటాలను తీరొక్క పూలతో అందంగా అలంకరించారు. పలువురు దీక్షాపరులు అయ్యప్ప పాటలను ఆలపిస్తూ నృత్యం చేశారు.

## మెగా రక్తదాన శిబిరం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా విద్యార్థులతో పాటు పలువురు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలను కళాశాల ప్రిన్సిపాల్ అనిత అభినందించారు. రక్తదానంపై అపోహలను వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## భయభ్రాంతుల మధ్య విధులు నిర్వహించే దుస్థితిని కల్పించొద్దు: మాజీమంత్రి

ఎదులాపురం,డిసెంబర్14: మెడికోలపై దాడు లు జరిగితే పేదలకు వైద్య చికిత్సలు అందించడం కష్టతరం అవుతుందని, భయభ్రాంతుల మధ్య విధులు నిర్వహించే దుస్థితిని కల్పించవద్దని మాజీ మంత్రి,బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. రిమ్స్‌లో జరిగిన దాడిని ఖండిస్తూ వైద్య విద్యార్థులు గురువారం కలెక్టరేట్ ఎదుట అం దోళన చేపట్టారు. తమకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నిరసనల నినా దాలతో హోరెత్తించారు. మాజీ మంత్రి జోగు రామన్న వారికి మద్దతు పలికి ధర్నాలో బైఠాయిం చారు. బాధిత వైద్యవిద్యార్థులను దాడికి సంబం ధించిన వివరాలు అడిగి తెలుసుకుని వారికి ధైర్యం కల్పించారు. కళాశాలలోకి వాహనంలో చొరబడి దాడికి పాల్పడం అమానుషమని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ అక్కడికి చేరుకొని పరిస్థితిపై ఆరాతీశారు. ధర్నా చేస్తున్న వైద్యవిద్యార్థులతో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో వైద్య విద్యా ర్థులు ఆందోళనను విరమించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు రామన్న , బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, ము న్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, నాయకులు సాజిదోద్దీన్, మెట్టుప్రహ్లాద్, యూనుస్ అక్బని, వేణు గోపాల్ యాదవ్, దయకర్, అశోక్, రము, తదితరులున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మాజీ ఎంపీ




ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నగేశ్

తాంసి, డిసెంబర్ 14 : బోథ్ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన అనిల్ జాదవ్‌ను మాజీ ఎంపీ గొడం నగేశ్ హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు తాటిపల్లి రాజు, కుమ్ర సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు గుర్తించాలి

బోథ్, డిసెంబర్ 14: గ్రామంలో ఉపాధిహామీ కూలీలు సూచించిన విధంగా పనులు గుర్తించి చేపట్టాలని సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ డీ నారాయణరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని ధన్నూర్(బీ) గ్రామంలో 2024–25 సంవత్సరానికి గాను ఈజీఎస్ కింద చేపట్టబోయే పనుల గుర్తింపు, ప్రణాళిక కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాబ్ కార్డులున్న ప్రతి కూలీ పనులకు వచ్చేలా సిబ్బంది చూడాలని సూచించారు. ఇక్కడ టెక్నికల్ అసిస్టెంట్ నరేశ్, ఎఫ్‌ఏ మహేందర్‌గౌడ్, కార్యదర్శి శిరీష, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ పూర్తి చేయించాలి

బోథ్, డిసెంబర్ 14: తెల్లరేషన్ కార్డుదారుల ఈకేవైసీ పూర్తి చేయించాలని బోథ్ తహసీల్దార్ సుభాశ్‌చందర్ సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో చౌకధరల దుకాణాల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఉన్న తెల్లరేషన్‌కార్డుల్లోని లబ్ధిదారుల్లో 75 శాతం వరకు ఈకేవైసీ పూర్తయ్యిందన్నారు. మిగిలిన వారివి వెంటనే పూర్తి చేయించాలని సూచించారు. సమావేశంలో నాయబ్ తహసీల్దార్ మల్లేశ్, ఆర్‌ఐలు సునిత, చంద్రశేఖర్, డీలర్ల పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

గుడిహత్నూర్,డిసెంబరు14: మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభ గల విద్యార్థులకు ఉల్లస్ ట్రస్ట్ ద్వారా స్కాలర్‌షిప్ అందజేశారు. గురువారం మన్నూర్ జిల్లా పరిషత్, గుడిహత్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు రూ. 1000 చొప్పున స్కాలర్‌షిప్‌ను ఉల్లస్ ట్రస్ట్ సభ్యుడు చంద్రకాంత్ సంగలే అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పతంగే బ్రహ్మనంద్, సర్పంచ్‌లు జాదవ్ సునీత,జాడి సుభాశ్, ప్రిన్సిపాల్ శివాజీ,హెచ్‌ఎందేవిదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ సేవలను సద్వినియోగించుకోవాలి

బజార్‌హత్నూర్‌డిసెంబర్14 : బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని దేగామ బ్రాంచ్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మనోజ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని భోస్రా గ్రామంలో ఎం,వీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాతా బృందంతో బ్యాంకు సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



టెకం లక్ష్మిని సన్మానిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 14 : ఆదిలాబాద్ మండలంలోని చించుఘాట్ గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న పీవీటీజీ(కొలం) బాలిక టెకం లక్ష్మి గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి విలువిద్య(ఆర్చరీ) పోటీలకు ఎంపికైంది. గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి చించుఘాట్‌లోని ఆశ్రమ పాఠశాలకు వెళ్లి బాలికకు అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర స్థాయిలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన ఆర్చరీ పోటీల్లో పాల్గొనగా రాష్ట్ర స్థాయిలో 4వ స్థానంలో రాణించి ఇప్పుడు గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించడం చాలా సంతోషకరమన్నారు. లక్ష్యం పట్టుదల, కృషి ఉన్నవారు జీవితంలో అనుకున్నది సాధిస్తారని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తాను జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యానని టెకం లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రవీందర్, సంజీవ్, గోవింద్‌రావ్, అర్జున్ పాల్గొన్నారు.




నేరడిగొండ: సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

## తపాలా ఉద్యోగుల సమ్మె

నేరడిగొండ, డిసెంబర్ 14 : గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ డిమాండ్లను నెరవేర్చాలని నివధిక సమ్మె చేపట్టారు. గురువారం మండలకేంద్రంలోని తపాలా కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగసంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షన్ సహా అన్ని ప్రయోజనాలను కల్పించాలని కోరారు. రూ.5 లక్షల చొప్పున గ్రూపు బీమా వర్తింపజేయాలని, తమ కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. కమీషన్ పద్ధతిని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో బీఈఎంఎస్ రాజు, వెంకటేశ్ కార్తీక్, షామిలి, సరికి, ఏబీఎంఎస్, నారాయణ, అజీర్, అనిల్, అంజయ్య పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన బోథ్ ఎంపీపీ

బోథ్, డిసెంబర్ 14 : బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.తారక రామారావును గురువారం సాయంత్రం బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ కలిశారు. యశోధ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావ్‌ను పరామర్శించారు. అనంతరం కేటీఆర్‌ని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



కేటీఆర్‌తో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్